# 2

# మార్కు:

# క్రీస్తు, సేవకుడు

### శీర్షిక

మార్కు సువార్త రచయిత పేరునుబట్టి పిలువబడింది. యోహాను మార్కుచే ఈ రచన వ్రాయబడినట్టు సాధారణ అంగీకారముంది (అపొస్తలుల కార్యములు 12:25; 15:37), అతడు యెరూషలేమువాడు (అపొస్తలుల కార్యములు 12:12). యోహాను అనేది అతని హెబ్రీ పేరు, కాని మార్కు అనే తన రోమా పేరునుబట్టి అతన్ని మనం బాగుగా ఎరుగుతాం.

### పూర్వ చరిత్ర

పేతురు యెరూషలేములో పనిచేసిన కాలంలో, మార్కు పేతురుచే కన్వర్ట్ చేయబడినట్టు ఉంది (1 పేతురు 5:13). మార్కు రచన "పేతురు సువార్తననుసరించినదని" ఆది రచయితలు అంటారు. అందులో (పరిశుద్ధాత్మచే నడిపింపబడి) పేతురు ప్రకటనను అతని జ్ఞాపకాలను మార్కు వ్రాశాడు. అపొస్తలుల కార్యములు 10:34–43లో మొదట అన్యజనులలోనుండి మార్పు పొందినవారికి పేతురు చేసిన ప్రసంగం మార్కు సువార్త రచనకు అవుట్‌లైన్‌గా పనిచేస్తుంది (38వ వచనం గమనించు). ఒక పారంపర్యం చెప్పినట్టు, మార్కు యొక్క చేతిప్రతిని పేతురు తనిఖీ చేసియుండినట్టయితే, అతని రచన పేతురు మరణానికి ముందు (క్రీ.శ. 65–68 మధ్యలో) వ్రాయబడిందంటారు.

మార్కు బర్నబాకు మేనల్లుడు (కొలొస్సయులకు 4:10). మొదటి సువార్త ప్రయాణం అతడు పౌలు, బర్నబాలతో ప్రారంభించాడు, అయితే అతడు వెనుకకు తిరిగి వచ్చాడు (అపొస్తలుల కార్యములు 13:13). రెండవ ప్రయాణంలో మార్కును తోడుకొనిపోయే విషయంలో పౌలు బర్నబాలకు అంగీకారం కుదరక పోగా, బర్నబా అతనిని తనతో కుప్రకు తోడుకొనిపోయాడు (అపొస్తలుల కార్యములు 15:36–41). మార్కు తరువాత సంవత్సరాలలో పౌలు యొక్క నమ్మికను చూరగొనినట్టున్నాడు, ఎందుకంటే అతడు పౌలుతో పాటు రోములో కన్పిస్తాడు (కొలొస్సయులకు 4:10; ఫిలేమోను 24; 2 తిమోతి 4:11 చూడు).

మత్తయి సువార్తవలె కాక, యూదేతర శ్రోతలకు మార్కు రచన వ్రాయబడినట్టుంది. అన్యజనుల అభిలాషను ఆకర్షించని సంగతులను అతడు తొలిగించాడు – వంశావళులు, నెరవేర్చబడిన ప్రవచనాలు ఒక్క మినహాయింపుతో. యూదుల పూర్వ గాథ మీద అతడు

నొక్కి చెప్పలేదు; యూదుల పారంపర్యాన్ని ప్రస్తావించినప్పుడు, అతడు దాన్ని సాధారణంగా వివరించాడు. రోమా శ్రోతలను మార్కు అడ్రస్ చేసినట్టు అనేకమంది రచయితలు ఫీలయ్యారు. కథలలో అతడు లాటిన్ ప్రయోగాలను ఉపయోగించాడు, తక్కిన సువార్త రచయితలు గ్రీకు ప్రయోగాలను ఉపయోగించారు.

యేసు రాజు అని మత్తయి నొక్కి చెప్పితే, యేసు సేవకుడు అని మార్కు నొక్కి చెప్పాడు. మార్కుది కార్యముల వర్ణనయైయుంది. యేసు కేవలం బోధకుడు మాత్రమే కాదు కాని యితరులకు సహాయము చేయడానికి కార్యములు జరిగించినవాడని మార్కు తెలుపుతాడు. కీలక లేఖన భాగం మార్కు 10:45: "మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెను." యేసు అద్భుతములను మార్కు నొక్కి చెప్పాడు ఎందుకంటే వాటిలో యేసు ప్రజలకు సేవచేసినవాడుగా కన్పిస్తాడు.

పలు ప్రాముఖ్యమైన చేతిప్రతులలో మార్కు యొక్క చివరి 12 వచనాలు కనిపించవు. అవి మూల వాక్యమునకు చెందినవేయని సాంప్రదాయ ప్రకారమైన రచయితలనేకులు నమ్ముతారు – అసలు దానిలో భాగమేయని లేదా దైవ ప్రేరేపితుడైన మరొక లేఖకునిచే దైవప్రేరేపితమైన ఫుట్‌నోట్ చేర్చబడిందని అంటారు. (ద్వితీయోపదేశకాండపు చివరి మాటలు యెహోషువచే కూర్చబడినట్టు, వగైరాలు.) మార్కు 16:9–20లోని ఉపదేశాలు క్రొత్త నిబంధనలోని వేరే చోట్ల కన్పిస్తాయి; ఈ 12 వచనాలమీద ఏ ప్రాథమిక సత్యము కూడ ఆధారపడియుండలేదు.

**అవుట్‌లైన్**

I. సేవకుడు సేవ చేయ సిద్ధపడతాడు (1:1–13): యేసు తన విశ్వాస యోగ్యమైన నిదర్శనములను పొందుతాడు.

II. సేవకుడు సేవచేయనారంభిస్తాడు (1:14–8:30).
   A. సేవా *ప్రారంభం* (1:14–2:12).
   B. విమర్శ ఆరంభమౌతుంది (2:6–3:35).
   C. సేవ *సవాలు చేయబడింది; సంఘర్షణ* (4:1–8:30); *శిఖరాగ్రం*: మంచి ఒప్పుకోలు (8:27–30).

III. సేవలలో మహా ఘనమైన కార్యము కొరకు సేవకుడు సిద్ధపడతాడు: సిలువలో మరణించడం (8:31–15:47).
   A. ఆయన పరిచర్య ముగింపు (8:31–10:52).
      1. ఆయన తన శిష్యులను సిద్ధపరచ ప్రయత్నిస్తాడు.
      2. ఆయన యెరూషలేమునకు ప్రయాణమౌతాడు.
   B. కీలక సమయం: తన పరిచర్యలో చివరి వారం (11:1–14:42).
   C. ఆయన సిలువ మరణం, సమాధి (14:43–15:47).

IV. పునరుత్థానంచే సేవకుడు హెచ్చింపబడ్డాడు (16); గ్రేట్ కమీషన్ (16:15, 16).

**మార్కు సువార్తనుండి పాఠాలు**

సువార్త రచనలన్నిటివలె – మార్కు యొక్క ఉద్దేశం – యేసు మెస్సీయా, దేవుని కుమారుడును మన రక్షకుడునైయున్నాడు. రచన ఈ మాటలతో ఆరంభమౌతుంది: "దేవుని కుమారుడైన యేసుక్రీస్తు సువార్త ప్రారంభము" (1:1). తక్కిన రచనలనుండి మార్కు తన అప్రోచ్‌లో మాత్రమే తేడాగా ఉంటాడు. యేసు యొక్క సంక్షిప్త వర్ణ చిత్రాన్ని పెట్టి, ఆ చిత్రం తనకు తానే మాట్లాడుకునేలా ఈ రచన చేస్తుంది.

"అక్కరతో కూడిన సువార్త" అని మార్కు పిలువబడింది. ప్రజల ఆరోగ్యము, ఆకలి, సంతోషము, నిస్సహాయత, కష్టాల విషయంలో యేసు అక్కరగలవారైయున్నారు. ఇతరులకు సేవ చేయడంలో మనం ఆయనవలె ఉండవలెననేది మనకు సవాలుగా ఉంది (10:42–45).

మార్కు 16:15, 16లో యివ్వబడిన గ్రేట్ కమీషన్ను శ్రద్ధగా చదువు. దానిని అపొస్తలుల కార్యములలో చేపట్టిన సంగతిని గమనించు. సువార్త ప్రకటించబడాలని మరియు దానికి సరియైన ప్రత్యుత్తరం విశ్వాసము, బాప్తిస్మం అని యేసు చెప్పారు. ఈ రెండు షరతులు నెరవేర్చబడినప్పుడు, గత పాపములనుండి రక్షణ కలుగుతుంది. తొలిసారిగా సువార్త ప్రకటింపబడినప్పుడు (అపొస్తలుల కార్యములు 2:36), జనులు ఆ సందేశాన్ని నమ్మారు అప్పుడు ఏమి చేయాలో అడిగారు (అపొస్తలుల కార్యములు 2:37). అందుకు పేతురు, బాప్తిస్మం పొందుడి, ఫలితంగా గత పాపములకు క్షమాపణ వస్తుందని (అపొస్తలుల కార్యములు 2:38) యేసు యొక్క ఆదేశాన్ని ఖచ్చితంగా అనుసరిస్తూ చెప్పాడు. ప్రభువువారి ఆదేశం గౌరవించబడాలి: ప్రకటింపబడే సువార్త వినాలి, విశ్వసించాలి, బాప్తిస్మం పొందాలి, అప్పుడు రక్షణ పొందాలి.

## యేసే జవాబైయున్నాడు (మార్కు 2:1-12)

మనకందరికి సమస్యలుంటాయి: వివాహ సంబంధమైన సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ఉద్వేగ సమస్యలు, వగైరాలు. అవి ఎలాటివైనా, మన సమస్యలకు యేసే జవాబు. క్రొత్త నిబంధన అంతా ఈ సత్యాన్ని చాటుతుంది. కాని మన ఉద్దేశాల కొరకు, మార్కు 2లో కన్పించే క్రీస్తు జీవితంలోని ఒక సంఘటనను మనం చూద్దాం.

I. నలుగురు స్నేహితులు, ఒక రోగి: యేసే జవాబు (2:1–4).

A. దృశ్యం సిద్ధపరచబడింది (1–3 వచనాలు).

1. గలిలయలో సువార్త ప్రకటించి రోగులను స్వస్థపరచి ప్రభువు కపెర్నహూముకు చేరుకున్నారు. ఆయన విశ్రాంతి కోరినట్టున్నారు (1:4, 5, 35), కాని "యేసు తిరిగి వచ్చారన్న" సమాచారం

వ్యాపించింది. ఆయన ఉన్న యిల్లు జనులతో గుమికూడింది.

2. "పక్షవాయువుగలవానిని" భయంకరమైన స్థితిలో నలుగురు స్నేహితులు తీసికొని వస్తారు.

B. ఈ నలుగురు తమ స్నేహితుని ఎందుకు తెచ్చినట్టు? యేసే జవాబని వారు గ్రహించినట్టున్నారు (5 వ.).

1. సహాయం చేయు యేసు శక్తియందు వారు విశ్వసించారు (10 వ.).
   - ఎ. గతంలో యిది కపెర్నహూములోను, గలిలయ ప్రయాణంలోను ప్రదర్శింపబడింది.
   - బి. మన సమస్యలలో ఎవరును మనకు సహాయం చేయరని మనం తలంచవచ్చు, కాని ప్రభువుతో సమస్తము సాధ్యములే (10:27)!

2. ప్రభువు అక్కరగలవారని, ఆయన తన శక్తిని ఉపయోగించడానికి యిష్టపడతారని వారు యేసునందు నమ్మిక కలిగియున్నారు!
   - ఎ. ఇటీవల తన ప్రయాణంలో యేసు కుష్ఠరోగిని స్వస్థపరచారు: "ఆయన కనికరపడి, చెయ్యి చాపి వానిని ముట్టి, ..." (1:41). స్వస్థపరచడానికి ఆయన తాకనక్కరలేదు; అది తన కనికరపు తాకుడు.
   - బి. మన సమస్యలకు క్రీస్తు జవాబు మాత్రమే కాదు; ఆయన మనకు సహాయం చేయగోరువాడు అని మనం గ్రహించాలి, ఆయన మన కొరకు లక్ష్యపెడతాడు!

C. జనము గుమికూడియున్నందున వారు లోపలికి ప్రవేశింపలేకపోయారు (4 వ.).

1. వారు వదలిపెట్టలేదు లేక పట్టువీడలేదు:
   - ఎ. వారు కష్టమైనదాన్ని చేశారు. వారి స్నేహితుని యింటిమీదికి మోసికొని పోవడం సులభం కాదు. (వెలుపట మెట్లు ఉన్నట్టు లేఖనం చెప్పలేదు.)
   - బి. వారు ఊహించనిదాన్ని చేశారు. పై కప్పులో రంధ్రం చేశారు.
   - సి. వారు ఖరీదైనదాన్ని చేశారు. వారు చెడగొట్టినదాని ఖరీదైనా కట్టించాలి లేక వారైన దాని స్వయంగా రిపేరు చేసి యివ్వాలి.

2. యేసు అవసరమైయున్న స్నేహితులు మనకందరికి ఉన్నారు. ప్రభువునొద్దకు వారిని తోడుకొనిపోడానికి, కష్టమైనదానిని, ఎదురుచూడనిదానిని, ఖరీదైనదాన్ని మనం చేస్తున్నామా?

II. యేసు మరియు ఆ రోగి: ప్రతి సమస్యకు యేసు జవాబైయున్నారు (2:5-12).

A. మన దృష్టిని ప్రభువువైపు మల్చుదాం (5 వ.).

1. యేసు అతని స్నేహితులను గద్దించలేదు. మనకు సమస్యలున్నప్పుడెల్లా యేసు అందుబాటులో ఉంటారు.

2. యేసు ఆ మనిషి హృదయంలోనికి చూచాడు. దోషంతో అతడు పెనుగులాడుతున్నట్టు కనుగొన్నాడు (వచనం 5 గమనించు). ఆ మనిషి భౌతిక సమస్య పాపంవలన కలిగిందని ఆయన అనలేదు (యోహాను 9:1-3); బహు ప్రాముఖ్యమైనది మొదటిగా ఆయన బాగుచేశాడు.

B. *అన్నిటికంటే పైగా యేసు మన పాప సమస్యకు జవాబని* మనం గ్రహించనవసరం ఉంది.

1. మన సమస్యలను డీల్ చేయ సామర్థ్యం కలిగే నూతన తత్వశాస్త్రాన్ని తీసికొని రావడానికి యేసు రాలేదు. ఆలాటిదాన్ని చేయడానికి దేవుడు గొప్ప ఉపదేశకుడ్ని పంపియుండేవాడే, యేసు మన పాపముల నిమిత్తము మృతినొంద వచ్చాడు (మత్తయి 20:28)!

2. నీవు గాయపరచబడియుంటే, నీకు ఉపశమనం కావాలి; కాని మొదట, ఈ ప్రశ్నను అడుగుదాం, "యేసుతో నాకున్న సంబంధమేమి?" అనేక విషయాలలో మనం అక్కర కలిగియుండాలి. మనం రక్షణ ఆవశ్యకతగల పాపులం అనే విషయాన్ని తరచుగా మరచిపోతాం (రోమా 3:23; 6:23)!

C. కథ మిగిలిన భాగంలో, *జీవితంలో ఏ సమస్యకైన యేసు స్వయంగా తానే జవాబైయున్నట్టు* కనుబరచాడు, పాపపు సమస్య మాత్రమే కాదు (6-12 వచనాలు).

1. ఎప్పుడూ విమర్శకులుంటారు (6, 7 వచనాలు). యేసు దేవుడు కాకుంటే, ఆయన మరణపాత్రుడైన దేవదూషకుడు. "ఆయన దేవుడై *ఉండవచ్చా?*" అనేది ఆయన తరువాత ప్రశ్నయై ఉంటుంది. పరపక్ష ద్వేషం దానిని ఆలోచింపకుండ చేసింది.

2. వారి ఆలోచనలకు యేసు సమాధానం (8-11 వచనాలు):

ఎ. "నీ పాపములు క్షమింపబడినవని" చెప్పడం నిశ్చయంగా సులభమయ్యింది (9 వ.).

బి. ఆత్మ సంబంధమైన సమస్యలను పరిష్కరించగలడని నిరూపించుకొనడానికి యేసు తన సామర్థ్యాన్ని భౌతికమైన రోగంనుండి రక్షింపగల తన సామర్థ్యాన్ని చాటాడు (10, 11 వచనాలు). ఆత్మ సంబంధమైన మన సమస్యలను

ప్రభువు తీర్చినందున, ఆయన మన ప్రతి సమస్యను తీర్చగలవారైయున్నారు (రోమా 8:32).

3. సందిగ్ధాన్ని ఊహించి చూడు! ఏమీ సంభవింపకపోయినట్లయితే, యేసు మోసగాడన్నట్టు రుజువైయుండేదే. ఆ మనిషి లేచి నిలిచినట్టయితే, తాను ఏమని చెప్పుకొంటున్నాడో యేసు దానినంతటిని ఆయన అయ్యున్నట్టు కనుపరచుకొనేవాడే! (12వ వచనం చూడు.)
   - ఎ. క్రొత్త నిబంధనలోని తక్కిన అద్భుతములవలె, యిది కూడా తక్షణమైనదియు, సంపూర్ణమైనదియు, ఒప్పించునదైయుంది!
   - బి. అది వారికి దిగ్భ్రమ కలిగించినదై ఉంది (మత్తయి 9:8; లూకా 5:26)!

ముగింపు

A. జీవితంలో మన సమస్యలకు యేసే జవాబు!

B. నీకు సమస్యలుంటే యేసు నీకు సహాయం చేయనీ!

1. మొదటి పాపపు రుణాన్ని ఆయన తీసిపారవేయనీ (16:16).
2. జీవితం దేన్ని తీసికొని వచ్చినా, నీకు సహాయపడడానికి నీవు ఆయన మీద ఒరుగు. ఆయన భౌతికమైన అద్భుతం చేయరుగాని, నీకు కావలసిన మూల ద్రవ్యాలన్నీ యిస్తాడు: ప్రేమగల ఆయన ప్రసన్నత (హెబ్రీయులకు 13:5), ఆయన ఆత్మ నిన్ను బలపరచడానికి (అపొస్తలుల కార్యములు 2:38), దేవుని యొద్దనుండి జ్ఞానము (యాకోబు 1:5), సంఘము అనబడే శ్రద్ధ వహించే కుటుంబాన్ని యిస్తాడు (అపొస్తలుల కార్యములు 2:41, 47)!